1

నవతెలంగాణ
మనుగు తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం | జనవరి 05, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి రాములు

నవ తెలంగాణ -చండూరు



సీపీఐ(ఎం) , గీత కార్మిక సంఘంలో, ప్రజా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి రాములు అని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. రబ్బాని అన్నారు. శనివారం గట్టుప్పల లో మండల కేంద్రంలో రాములు 6వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ గట్టుపల టౌన్ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు లేని లోటు పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గట్టుపల్ టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్ పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు, కక్కునూరి, నగేష్ బొబ్బల, చంద్రయ్య, కర్నాటి యాదయ్య, నల్లవెల్లి బిక్షం,ముసుగు బుచ్చిరెడ్డి, పసుపుల చెన్నయ్య దుబ్బాక శంకరయ్య, మొద్దు గాలయ్య, కిన్నెర బిక్షమయ్య,పెదగాని రాజు, పెదగాని రవి, తదితరులు పాల్గొన్నారు.

యాదప్రియకు రాష్ట్రస్థాయి పురస్కార అవార్డు

నవతెలంగాణ- నకిరేకల్



హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకల్లో నకిరేకల్ మండలం కనపర్తి గ్రామ ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు నడికుడి యాదప్రియ రాష్ట్రస్థాయి మహిళా ప్రతిభా పురస్కార అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సావిత్రిబాయి పూలే ఉత్సవ కమిటీ చైర్మెన్ మని మంజరి అందజేశారు.

విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయాలి

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసి వారి ఆలోచన విధానాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర శాసనమండలి చైర్మెన్గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన, సైన్స్, గణిత , పర్యావరణ ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రదర్శనలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ పోటీ ప్రపంచంలో సైన్స్ కు పోటీ పెరుగుతున్నదని అన్నారు. సైన్స్ ఆధారంగానే జీవన విధానం మారుతున్నదని, ఆధునిక వ్యవసాయ రంగంలో సైన్స్ ది కీలకపాత్ర అని, అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరుగుతున్నదని తెలిపారు. వ్యవసాయ రంగంలో మానవ వనరులను తగ్గిస్తూ గిట్టుబాటు ధరలు ఏ విధంగా సాధించాలో రైతులు అవలంబిస్తున్నారని, గతంలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉండేదని, శాస్త్రవేత్తలు వివిధ రకాల యంత్ర పరికరాలు, పనిముట్లు కనుక్కోవడం వల్ల ప్రస్తుతం వ్యవసాయం చాలా సులభమైందని తెలిపారు.బీటెక్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక సబ్జెక్టుగా ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు. సైన్స్, గణితం, పర్యావరణం, కమ్యూనికేషన్ తదితర ముఖ్యమైన 7 అంశాలు మనిషి చుట్టూ ముడిపడి ఉన్నాయని, జిల్లా స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో 236 ప్రాజెక్టుల ను 2000 మంది విద్యార్థులు సందర్శించడం అభినందనీయమని తెలిపారు .భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేయడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని, విద్యార్థుల సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీసి వారిని శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, విద్యార్థుల ఆలోచన విధానాన్ని పెంపొందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధనత ఇస్తున్నదని, ఇందులో భాగంగా బడ్జెట్లో ప్రతి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలను విద్య పై ఖర్చు చేస్తున్నదని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వ్యవస్థను అమలు చేస్తున్నదని, రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ప్రదీప్ ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ బాలశౌరి రెడ్డి, గుమ్మలమోహన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవ తెలంగాణ -క్లాక్ టవర్

నల్లగొండ మండలంలోని అన్నా రెడ్డిగూడెం గ్రామంలో నిర్మించిన 75 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అన్నా రెడ్డి గూడెం గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లను నిర్మించి లబ్ధిదారులను ఎంపిక చేసి ఇప్పటివరకు పట్టాలిచ్చి పంపిణీ చేయకపోవడం పై ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ డబుల్ బెడ్ రూమ్ లను చూసినట్టైతే అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారాయన్నారు. మంచినీటి సదుపాయం, ఎలక్ట్రిసిటీ, కిటికీలు, కంప చెట్లను తొలగించి, మురుగునీటి డ్రైన్ని ఏర్పాటు చేయాలని



కోరారు. అన్నారం పీడబ్ల్యుడి రోడ్డు నుండి వయా అన్నా రెడ్డిగూడెం మీదుగా తొరగల్లు పిడబ్ల్యుడి రోడ్డు వరకు బీటీ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి చిత్తశుద్ధితో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి సంక్రాంతిలోపు ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. సంక్రాంతి లోపు పేద ప్రజలకు ఇళ్లను పంపిణీ చేయకపోతే ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఆ పార్టీపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, జిల్లా అంజయ్య, కొండ వెంకన్న,బొల్లు రవి, కొత్త అంజయ్య మాజీ సర్పంచ్ బత్తుల బక్కయ్య, బత్తుల వెంకన్న, సైదులు, చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

కనగల్ మండలంలో..

కనగల్ మండలం చర్లగౌరారం, పొనుగోడు గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆ పార్టీ బృందంతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, బ్రహ్మానందరెడ్డి, సుల్తానా, నరసింహ బిక్షం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అరుల్జైన వారికి ఇవ్వాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అరుల్జైన వారికి లాటరీ ద్వారా ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆ పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అర్హులైన వారికి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామన్న హామీ అమలులో , పూర్తిస్థాయిలో నిర్మించడంలో విఫలమయ్యారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే నిర్మాణాన్ని పూర్తిచేసి అర్హులైన వారికి లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 90 శాతం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కంప్లీట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .వెంటనే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అరుల్జైన వారికి ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, నాయకులు భీమగాని గణేష్ ,గండమళ్ళ రాములు ,చెనగోని వెంకన్న ,ఆకిటి లింగయ్య ,జంజీరాల సైదులు ,జంజీరాల ఉమా ,మంత్రాల మంగమ్మ ,మాలి భార్గవి, కోట్ల గోవర్ధన్ రెడ్డి ,శరత్ ,నలపారాజు యాదయ్య ,పోకల యూన్సీ, సైదిరెడ్డి ,భీమగాని విజయలక్ష్మి ,రొట్టెలు జానయ్య ,రాములు, రమేష్, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ,అర్హులైన పేదలందరికీ ఇండ్లు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు వట్టిమర్తి గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను ఆ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిరుపేదలు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తూ ఎన్ని ఆందోళనలు చేసినా ఎన్ని దరఖాస్తులు చేసుకున్నా ,పేద వాళ్ళ సొంత ఇంటికల పాలకులు నెరవేర్చలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాలలో 242 ,వట్టిమర్తిలో 100 ,గుండ్రాంపల్లిలో 60 ఇండ్లు మంజూరు చేసి, వాటిని పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల లో నిర్మించే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నెల రోజుల లో పూర్తి చేసి ,ఇళ్లస్థలాలు ఉన్నచోట ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే, అర్హులైన పేదలందర్నీ సమీకరించి ,ప్రత్యక్ష



కార్యాచరణకు సీపీఐ(ఎం) సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ ,మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి, మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి ,గుడిసె లక్ష్మీనారాయణ ,అక్కెనపల్లి నాగయ్య ,ఐతరాజు యాదయ్య ,జిట్ట స్వామి,పి నరేష్ , కోనేటి రాములు,కందగట్ల గణేష్, మేడి సుగుణమ్మ, కడగంచి అండాలు , మాదరబోయిన వెంకన్న,పాలమాకుల అర్జున్,రుద్రవరం మహేష్, బద్దుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన గిరిజన రైతులకు

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కింద ఆర్ఓఎఫ్ఆర్ భూములు కోల్పోయిన నిరుపేద గిరిజన రైతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని శనివారం దామరచర్ల మండలంలోని వీర్లపాలెం రెవెన్యూ పరిధిలోని దుబ్బ తండ, సాత్ తండా గ్రామాలకు చెందిన రైతులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు బాలు నాయక్, చందు, రాముడు మాట్లాడుతూ తాత తండ్రుల కాలం నుండి భూమిని సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నామని తెలిపారు 2006-07 సంవత్సరంలో ప్రభుత్వం ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో మా భూములను ప్రభుత్వం సేకరించిందని ఆ సమయంలో తమకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారని తెలిపారు. భూములు కోల్పోయిన తమకుఉపాధి అవకాశ లేక ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. పట్టా భూమి కోల్పోయిన వారికే ల్యాండ్ లూసర్ సర్టిఫికెట్ ఇచ్చారని, ఆర్ఓఎఫ్ఆర్ భూములు కోల్పోయిన ఎలాంటి సర్టిఫైడ్ ఇవ్వకపోవడంతో పాటు ఉపాధి చూపలేదని చెప్పారు. నిరుపేద గేర్ల కుటుంబాలకు చెందిన తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటేశ్వర్లు, ఎం సైదా నాయక్, జి మానియా, ఏ గోవిందు, ఆర్ సైదా, గోపి నాయక్, రవి, తావు, పాండు, సైదా, హనుమంతు, అంగోత్ శ్రీను నాయక్, శంకర్, కృష్ణ, గోవిందు, నాగు నాయక్, సేవా, ముని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను సిద్ధం చేయాలి



- గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -మిర్యాలగూడరూరల్

ఈ ఏడాది మొక్కలు నాటే కార్యక్రమానికి నర్సరీలను సిద్ధం చేయాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఏడవెల్లి శేఖర్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాలులో జరిగిన మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గంలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీ ఏర్పాటు స్థల సేకరణ చేసి మట్టి, మొక్క విత్తనాలతో బ్యాగులు నింపాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 46 నర్సరీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేసేందుకు ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి పనులు చేయాలని, కనీసం 25 మంది కూలీలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాదిలో చేయాల్సిన పనులు, పంట కాల్వల పనులు గుర్తించాలని, అంచనాలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంపిడీఓ ఎం. శేషగిరిశర్మ, సహాయ గ్రామీణాభివృద్ధి అధికారులు బాలకృష్ణ, నవీన్ కుమార్ పాల్గొన్నారు.



కుంచం వెంకమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని నోముల గ్రామ మాజీ సర్పంచ్ కొంచెం రమణమ్మ సోమయ్య మాతృమూర్తి కుంచం వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం దశదినకర్మ సందర్భంగా స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆమె చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఆయా పార్టీల నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.



మాజీ సీఎల్పీ నేత జానారెడ్డిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

నాగార్జునసాగర్ లోని జానారెడ్డి నివాసంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలను శనివారం కాంగ్రెస్ మండల నాయకులు కలిసి బొకే ఇచ్చినూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణ నాయక్,ఉపాధ్యక్షులు లాలు నాయక్, మునినాయక్, బిక్కు నాయక్, రాజు నాయక్, బాలు నాయక్, శివాజీ నాయక్, రాములు నాయక్, హరినాయక్, శంకర్ నాయక్,వెంకన్న, అనుముల అంజి, తారాసింగ్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్,మోతి నాయక్,వెంకటేశ్వర్లు,మంగ్తా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గురుకుల స్టడీ మెటీరియల్స్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురుకుల ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న నాలుగో తరగతి విద్యార్థులకు శనివారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.జానకి , ఉపాధ్యాయులు సరస్వతి ,మౌనిక ,సరిత ,భారతి, విమల తదితరులు పాల్గొన్నారు.

ముల్కలకాల్వలో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ముల్కలకాల్వ గ్రామంలో శనివారం గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ దుర్గారమాదేవి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 52 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించామని, 33 దూడులకు నట్టల నివారణ మందులను తాగించినట్లు తెలిపారు. కార్యక్రమంలోవీఎల్‌వో వెంకటేశ్వర్లు, వీఏ శ్రీకాంత్, వీఏ సుబానా, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు వెంకట్‌రెడ్డి,ప్రభాకర్, విజయేందర్, శ్రీను, సందీప్, హరికృష్ణ, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

ఆచార్య రవ్వ శ్రీహరి సాహిత్యం సమాలోచనపై సదస్సు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య రవ్వ శ్రీహరి సాహిత్యం సమాలోచనంపై జాతీయ సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ క్రమశిక్షణకు నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ఆచార్య రవ్వ శ్రీహరి అని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన రవ్వ శ్రీహరి సాహిత్యం పట్ల మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ వారు సాహిత్య సదస్సు నిర్వహించడం సముచితంగా ఉందన్నారు.. తెలుగు తెలుగు అకాడమీ పూర్వాధ్యక్షులు ఆచార్య కే యాదగిరి మాట్లాడుతూ 35 వేల పదాలతో శ్రీహరి నిఘంటువు తయారుచేసిన ప్రభువా శ్రీహరి కృషిని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆచార్య అంజి రెడ్డి అధ్యక్షత వహించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సత్కరించింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, డా బెల్లి యాదయ్య, డా కోయి కోటేశ్వరావు, వెల్దండి శ్రీధర్, డా కృష్ణ కౌండిన్యతెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ ఆనంద్ డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి జి నరసింహ శ్రీమతి అనిత కుమారి పాల్గొన్నారు..

నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్కెట్ చైర్మెన్

నవతెలంగాణ -పెద్దవూర



నవతెలంగాణ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి శనివారం హాలియా మున్సిపాలిటీలో ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో నవతెలంగాణ పత్రికకు మంచి ఆదరణ లభించాలని, నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికలకంటే ధీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. పత్రికలు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని, అందులో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సోషల్ మీడియా కన్వీనర్ దగ్గడ్ బాలు నాయక్,దామరచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పవన్ నాయక్,అశోక్ నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ..

యూటీఎఫ్ 50 ఏండ్లుగా కృషి

- నల్లగొండలో యూటీఎఫ్ జాతను ప్రారంభించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం యూటీఎఫ్ 50 ఏండ్లుగా కృషి చేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవం , 11వ మహాసభల జాతాను శనివారం నల్లగొండ జిల్లాకేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చావా రవి , ఎ.వెంకట్ లతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం



నల్లగొండ యూటీఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ 1974 లో ఏర్పడ్డ యూటీఎఫ్ క్యాడర్లకు ప్రాంతాలకు, మేనేజ్మెంట్లకు అతీతంగా ఉపాధ్యాయులను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం 50 ఏండ్లుగా కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 11 రాష్ట్ర మహాసభలు జరిగాయని, రెండవ మహాసభ ఉమ్మడి ఖమ్మం లో, 9వ మహాసభ హైదరాబాదులో, 11వ మహాసభ ఉమ్మడి నల్లగొండలో జరిగాయన్నారు. 17వ రాష్ట్ర మహాసభ కాకినాడలో జరుగుతుందని ఆ స్వర్ణోత్సవ మహాసభకు ఖమ్మం, హైదరాబాద్, నల్లగొండ నుండి పతాక జాత బయలుదేరి కాకినాడకు వెళ్తున్నాయని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమ ఉద్యమంలో యూటీఎఫ్ చురుకుగా ఉందని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం , ప్రభుత్వ రంగ బలోపేతం కోసం నికరంగా నిలబడి అనేక ఉద్యమాలు చేశామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యమాలకు అండగా నిలిచి నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న నిరాడంబర వ్యక్తి, నిబద్ధత కలిగిన వ్యక్తి, ప్రజా గొంతుక ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలన్నారు. శాసనమండలిలో తనదైన ముద్ర చూపిస్తూ ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డ వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నాగమణి, శాంతి కుమారి, శ్రీధర్, వెంకటప్ప, రవికుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి, పెరుమాళ్ళ వెంకటేశం, ఎడ్ల సైదులు, మోర్తాల శ్రీనివాసరెడ్డి, నలపరాజు వెంకన్న, గేర నరసింహ, నల్ల నరసింహ, కొమర్రాజు సైదులు గిరి యాదయ్య, పగిడిపాటి నరసింహ, విద్యాసాగర్ రెడ్డి, పి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జాతాకు ఘన స్వాగతం

నకిరేకల్ : టీఎస్ యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల సందర్భంగా కాకినాడకు బయలుదేరిన 9వ రాష్ట్ర మహాసభ పతాక జాతాకు శనివారం నకిరేకల్ లో టీఎస్ యూటీఎఫ్ నకిరేకల్ ప్రాంతీయ కార్యాలయం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్ మాట్లాడుతూ 1974 లో ఏర్పడ్డ యుటిఎఫ్ క్యాడర్లకు, ప్రాంతాలకు, మేనేజ్మెంట్ లకు అతీతంగా ఉపాధ్యాయులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి ఉపాధ్యాయుల సంక్షేమం



కోసం ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం 50 ఏళ్లుగా కృషి చేస్తున్నదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 11 రాష్ట్ర మహాసభలు జరిగాయని, రెండవ మహాసభ ఉమ్మడి ఖమ్మం లో, 9వ మహాసభ హైదరాబాదులో, 11వ మహాసభ ఉమ్మడి నల్లగొండలో జరిగాయన్నారు. 17వ రాష్ట్ర మహాసభ కాకినాడలో జరుగుతుందని ఆ స్వర్ణోత్సవ మహాసభకు ఖమ్మం, హైదరాబాద్, నల్లగొండ నుండి పతాక జాత బయలుదేరి కాకినాడకు వెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జాతా ప్రతినిధుల బృందం, ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.శ్రీనివాసచారి, పి.వెంకటేశం, నకిరేకల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్, శాలిగౌరారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె.రవి కుమార్, కేతేపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.జయసాగర్ నాయకులు తిరుమలయ్య, హరికృష్ణ, భద్రయ్య పాల్గొన్నారు.

కారు ఢీకొని కార్మికుని మృతి



నవతెలంగాణ- వేములపల్లి

కారు ఢీకొని రైస్ మిల్లు కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని శెట్టిపాలెం సమీపంలో అద్దంకి నార్కట్పల్లి రహదారిపై శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బీహార్ రాష్ట్రానికి చెందిన దోరగా సహాని చౌదరి (45) రోడ్డు దాటుతుండగా గుంటూరు నుండి హైదరాబాద్ వెళుతున్న ఎరుపు రంగు తార్ కారు ఢీ కొట్టి వెళ్ళిపోయింది. దీంతో సహాని అక్కడికక్కడే మృతి చెందాడు. మిల్లుల వద్ద సర్వీస్ రోడ్డు లేకపోవడం, అడ్డగోలుగా వాహనాలు నిలపడం, రాంగ్ రూట్లో వాహనాలు వెళ్లడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల మిల్లుల వద్ద రోడ్డు ప్రమాదాల బారిన పడి కార్మికులు చాలామంది మృతి చెందారని స్థానికులు వాపోతున్నారు. మృతుడు మహర్షి మిల్లులో పనిచేస్తున్నడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ సూర్యాపేట

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

నవ తెలంగాణ - మద్దిరాల



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని తహసీల్దార్ అమీన్ సింగ్ విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో 27 మంది పదవ తరగతి విద్యార్థులకు రూ.20వేల విలువైన స్టడీ చైర్లను పంపిణీ చేసి మాట్లాడారు. వార్షిక పరీక్షలు కష్టపడి చదివేందుకు సౌకర్యంగా ఉండాలని విద్యార్థులకు స్టడీ చైర్లు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటనారాయణ ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, కరుణాకర్, ఇందిర, శోభారాణి, రజిత, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చింతలపాలెం



సీసీరోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని శోభనాద్రిగూడెం గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎస్‌ఆర్‌ఈజిఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్ శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశినేని హైమావతి రామారావు, మండల పార్టీ నాయకులు సామ్యా రాజు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ



● మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరిగిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో డ్రా పద్ధతి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నెంబర్లు కేటాయించిన అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని కొనియాడారు. నిజమైన అర్హతగల పేదలకే ఇండ్లు కేటాయింపు జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నికల కోడ్, వనుల జాప్యం వల్ల నెంబర్లు కేటాయింపు ఆలస్యమైందని తెలిపారు. సూర్యాపేట లో ఎటువంటి అవకతవకలకు అవకాశ మివ్వని పేర్కొన్నారు. ఆదివిడంగా ప్రశాంతకు అటుంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నెంబర్లు తీసుకున్న ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయం

శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నలభై రోజుల పాటు కఠినమైన నియమాలు, దీక్షలో వుండే అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవాసమితి సభ్యులు ఆయన్ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటో బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బి.ఆర్.యస్ నాయకులు గోపగాని వెంకట నారాయణ గౌడ్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బండారు రాజా, శ్రీ ధర్మశాస్త సేవాసమితి అధ్యక్షుడు సేవాసమితి సభ్యులు యల్లంశెట్టి ఉపేందర్, గొట్టిపర్తి శ్రీకాంత్, వెంపటి పురుషోత్తం, రాచకొండ కృష్ణ, మేరెడ్డి ప్రకాష్, మైలార్ శెట్టి కృష్ణ, కుమ్మరికుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ..

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

● మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సీఐటీయూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనలో ధర్నా లో ఆయన మాట్లాడారు. 26 వేలు వేతనం అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటూ కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వము కార్మికుల ఎడల సవతి తల్లి ప్రేమ చూపుతుందని ఆయన విమర్శించారు. కనీసం కార్మికులు బ్రతకటానికి 26 వేలు ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పాలకులు అమలు చేయక పోవడం విచారకరమన్నారు. పెరిగిన ధరలు , చాలి చాలని వేతనాలతో కుటుంబానికి సరిపోయే పరిస్థితి లేదన్నారు. అనారోగ్య సమస్యలు, పిల్లల చదువులు, ఇంటి కిరాయిలు చెల్లించ లేక కార్మికులు తీవ్రమైన మానసిక వత్తిడితో జీవిస్తున్నారన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో పిఆర్ సవంత్సర కాలం నుండి చేయకుండా కమిషనర్ తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వోగోటి దశరథ, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు చాగంటి రమణ, కార్యదర్శి శివ, ఎల్లమ్మ, పాండు, సామ్యూయేల్, వెంకన్న, ధనమ్మ, సాయి, తదితరులు పాల్గొన్నారు.



సివిల్ సప్లై హమాలీలకు నూతన రేట్లు అమలు చేయాలి

● నెమ్మాది వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ- చివ్వెంల

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లై హమాలీ కార్మికులకు అక్టోబర్ 2024లో కుదిరిన రేట్ల ఒప్పందం ప్రకారం వేతనాల జీవోను వెంటనే విడుదల చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెలో ఆయన మాట్లాడారు. కార్మికులకు ఎగుమతి, దిగుమతి నూతన రేట్ల ఒప్పందం అమలు జరిగాయి వేతనాల చెల్లింపులకు వెంటనే జీవో విడుదల చేయాలన్నారు. జీవో విడుదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడనాడాలన్నారు. నూతన రేట్ల ఒప్పందాలను అమలు చేయడానికి జీవో విడుదల చేయకుండా హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని చెప్పారు. అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చర్చలు జరిపి ప్రస్తుత ఉన్న రేట్లు సమీక్షించి అదనంగా పెంపుదల చేసిన రేట్లను అమలు చేయకపోవడం సరికాదన్నారు. కార్మిక సంఘాలతో ఒప్పందం జరిగిన రేట్ల విషయంపై వారం రోజుల్లో జీవో విడుదల చేసి అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలైనా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ప్రభుత్వం నుండి జీవో వచ్చేవరకు సివిల్ సప్లై జేసిని హమాలీలు సమ్మెను ఐక్యంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 6 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అమ్మయ్య, ఉపాధ్యక్షులు ఏసు, నవీన్, రాంబాబు, నాగరాజు, వరుణ్, మధు వెంకన్న నరసయ్య పాల్గొన్నారు.

12,13,14 తేదీల్లో ఆశీర్వద సువార్త స్వస్థత సభలను జయప్రదం చేయండి

నవ తెలంగాణ-సూర్యాపేట

ఈనెల 12,13,14 లలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగే ఆశీర్వద సువార్త స్వస్థత సభలను జయప్రదంచేయాలని బిషప్ సాల్మన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. బి. జోహార్ గాబ్రియేల్, రెవ. డా. జలగం జేమ్స్ లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రెవ. డా. పి. జాన్ మార్క్ చిల్డ్రన్ హోం చర్చ్ లో గెట్ టూ గెదర్ మీటింగ్ ఏర్పాటు చేసి కరపత్రాలను విడుదల చేసి వారు మాట్లాడారు.



జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ , బెతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెబ్బాల లు కన్వీనర్లు గా సహకారంలు హ్యాపీ రోడ్స్ ప్రసంగీకులుగా హ్యాపీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు మూడు రోజుల పాటు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాస్టర్ బి. జోహార్, మిట్టగడుపుల హాజర్య, ఇంజమూరి గాబ్రియేల్, రెవ. దా. దరవత్ లాలు నాయక్, రెవ. డా. రెమడాల రూబెన్, పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు, పాస్టర్ పి. పిలిప్, రెవ. డా. పంది మార్క్, గుగులోత్ బాలాజీ నాయక్, పాస్టర్ యల్లు ప్రభాకర్, ఏర్పుల క్రిస్టోఫర్, డి. జాన్ ప్రకాష్, పాస్టర్ తంతపుల దయాకర్, పాస్టర్ బానోత్ శామ్యూల్, బానోత్ సుధాకర్, ధరావత్ నాగు నాయక్, పాస్టర్ య.రూబెన్, పాస్టర్ కొండేటి లాజర్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్ల జీవోను అమలు చేసి సమ్మె విరమింపజేయాలి

నవతెలంగాణ- ఊంగతుర్తి



పెంచిన కూలీ రేట్ల జీ ఓ ను తక్షణమే అమలు చేసి, సమ్మెను విరమింప చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారామ్ డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యాంసుందర్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ గోదాం అధ్యక్షులు బొంకూరి ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగవ రోజు నిరవధిక సమ్మెను సందర్శించి మాట్లాడారు. ఈ మేరకు సివిల్ సప్లై హమాలీలకు కమిషనర్ మధ్యలో జరిగిన ఒప్పందంలో పెంచిన కూలీ రేట్లను అమలు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికుల జీ ఓ అమలు చేసి ఏరియర్ అమలు చేసే 10 లక్షల వరకు కార్మికులకు ఆరోగ్య భీమాను కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమ్మెను విరమింప చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై హమాలీలు ఎం. లక్ష్మయ్య, వెంకన్న, వీరస్వామి, ఎల్లయ్య, సురేష్, రవి, రమేష్, వెంకన్న, హరికృష్ణ, అవిలయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - తిరుమలగిరి

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో శనివారం పీఆర్‌టీయూఎస్ మండల శాఖ అధ్యక్షులు కొరెడ్డి అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో పి ఆర్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి కిరణ్, అధ్యాపకులు మోహన్, సురేష్, చాంద్ పాషా, భరత్, తదితర అధ్యాపకులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే పోటీలు

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ప్రతిభ పాటవ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు దేవరశెట్టి జనార్ధన్, శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బాల భవన్ లో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సాంఘిక శాస్త్రం పైన మక్కువ పెంచుకోవాలని ప్రతి పోటీ పరీక్షల్లో ఈ సాంఘిక శాస్త్రానికి సంబంధించిన అనేక అంశాలు ఉపయోగపడతాయన్నారు. జిల్లాలో వివిధ ఫోరమ్ ల సభ్యులు ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ విద్యాశాఖ పరంగా త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో జిల్లా మొదటి ఐదు స్థానాల్లో నిలిచే విధంగా ప్రత్యేక దృష్టి సారించారని ఆ దిశగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలన్నారు. జిల్లా నుండి 10 జీపీఏ సాధించడంతోపాటు ప్రతి విద్యార్థి 70శాతం పైగా మార్కులు సాధించేలా ఉపాధ్యాయుల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు, ఈ సంఘం జిల్లా అధ్యక్షుడు రామినేని వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్, కోశాధికారి బొజ్జ మేరిబా, జిల్లా ఉపాధ్యక్షుడు వి సైదులు, కార్యదర్శ సభ్యులు సీనియ్య, సంయుక్త ,అమర్ కుమార్, వీరారెడ్డి, జానయ్య, కర్నాటి శ్రీనివాస్, సైదులు, జ్యోతి, బాల భవన్ సూపరింటెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గుర్తించడంలో..

నవ తెలంగాణ ముందుంటుంది

● ఎమ్మెల్యే మందుల సామేల్

నవ తెలంగాణ - మద్దిరాల



ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నించడంలో నవ తెలంగాణ దినపత్రిక ముందుంటుందని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నవ తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు, పనిపాల సుమతి వెంకన్న యాదవ్, పి ఎ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, నాయకులు మార్తా క్రిస్టమూర్తి, ఎల్లు అశోక్ రెడ్డి, డాక్టర్ శ్రీను, వక్కప రమేష్, తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, వాసంపల్లి వెంకట్ రెడ్డి, సోడం శ్రీను, చలం, ఉబ్బని రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



అర్హులైన వ్యవసాయ కూలీలందరికీ రూ.12 వేలు ఇవ్వాలని, రైతు భరోసాకు గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో వ్యవసాయ కూలీల గ్రామంలో పనుల దొరకక 10 కి.మీ దూరం వెళ్తుండడం పట్ల వారి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. వంద రోజుల ఉపాధి పనిచేసిన జాబు కార్డుదారులను మాత్రమే ప్రభుత్వం కల్పించే వ్యవసాయ కూలీల భరోసాకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలన్నారు. లబ్ధిదారులను కుదించే ఈ చర్యలకు స్వస్తి చెప్పి గ్రామసభల ద్వారానే ఎంపిక చేసి తక్షణమే విధి విధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో అఖిలపక్షం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరితో పాటు కూలీ పని చేసుకుని బ్రతికే పేదలందరికి అర్హులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఆధార్‌కార్డు, జాబ్ కార్డు, నెంబర్ బ్యాంక్ అకౌంట్ లింక్ పేరుతోనే వేలాదిమంది పేదలు జాబు కార్డును రద్దు చేశారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం మీద పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు, ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశాలు ప్రభుత్వం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు గంట సరిత, మామిడి నిర్మల, సిద్ధం నాగలక్ష్మి దార విజయమ్మ, కాసార్ల లక్ష్మమ్మ, షేక్ అమీదా, గోవమ్మ, విజయ, సుందరమ్మ, లక్ష్మమ్మ సైదులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రి బాయిపూలే జయంతి

నవ తెలంగాణ - మోతె

చదువుల తల్లి సావిత్రిబాయిపూలే 194వ జయంతిని మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జై నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులకు కార్పొరేషన్ హెల్త్ కార్డులు ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ నరసయ్య హైదరాబాద్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు శాంతినికేతన్ ప్రిన్సిపాల్ రాములు కస్పాండెంట్ ఎల్లయ్య ఉప్పలయ్య పాల్గొన్నారు.



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ -నేరేడుచర్ల

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. మండల కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అల్లాల శ్రీధర్, చలసాని అప్పారావు, బుడిగ ధనుంజయ, పరిషన బోయిన సైదులు, బొప్పన విలోచనారాణి, శ్రీనివాస్, ఆరే వెంకటయ్య, పొంకాల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవ తెలంగాణ -చివ్వెంల

టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో మండల విద్యాధికారి కేంద్రంలో క్యాలెండర్ డైరీ మండల విద్యాధికారి రమణ, సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి చింత రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బోడ దయాకర్, నాయకులు బి వీరస్వామి, ఎస్ శంకర్, పల్లె అనిల్ కుమార్, జే క్రాంతి ప్రభ, డి శ్రీనివాస నాయక్, ఎస్ కె నజీర్, ఎం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్‌లో జయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని జయ బిబిటి ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు హ్యూడిల్ వారు నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ నిర్వహించిన పోటీలో నలుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి రెండవ లెవెల్కు అర్హత సాధించి సత్తా చాటారని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. శనివారం పట్టణంలోని జయ పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించి ఆయన మాట్లాడారు. నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ జయ పాఠశాలలో నిర్వహించారని తెలిపారు. 6వ తరగతి నుండి ఎస్ జాహిద్, 8వ తరగతి నుండి ఆర్ వరుణ్ సందేశ్ రెడ్డి, 9వ తరగతి నుండి కె.మనస్విని, 10వ తరగతి నుండి ఎ.వేద అర్హత సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా జయువంటి విజయాలను భవిష్యత్తులో కూడా సాధిస్తామని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు , శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్



సాగర్ మేజర్ కలవలోకి ట్రాక్టర్ దూసుకెళ్లి బోల్తాపడడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండల కేంద్రానికి చెందిన బండి వెంకటనారాయణ వ్యవసాయ పనుల నిమిత్తం ఆమినాబాద్ గ్రామ శివారులోని సాగర్ మేజర్ కాలువ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు కాలువలోకి దూసుకుపోయింది. దూసుకెళ్లిన ట్రాక్టర్ కాలువలో బోల్తా పడటంతో ట్రాక్టర్ డ్రైవర్ బండి వెంకటనారాయణ ట్రాక్టర్ కింద ఇరుక్కుపోవడంతో జేసీబీ సహాయంతో బయటకి తీశారు. అప్పటికే బండి వెంకటనారాయణ(40) మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-చింతలపాలెం

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాసరావు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడాన్ని అన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కోదాడరూరల్



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్‌పోస్ట్ ఆవరణలో వాహనదారులకు ఎంవీఐ రాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, పాఠశాలల బస్సుల డ్రైవర్లు, వివిధ వస్తువులను రవాణా చేసే వాహనాల డ్రైవర్లు తమ విధి నిర్వహణలో రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను ఎప్పుడూ తమ వెంటే ఉంచుకోవాలని ఆయన సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలను సక్రమంగా పాటించడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదాల బారి నుండి రక్షించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వాహనాలపై భద్రత నిబంధనలను పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ సాయి ప్రసాద్, కానిస్టేబుళ్లు చిన్ని బాబు, దేవేందర్, జానకిరామ్, హెూంగార్డు కొండలు, సిబ్బంది సైఫుద్దీన్, రాజకుమార్ నాగరాజు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

నవతెలంగాణ- అర్వపల్లి

మండల కేంద్రంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ముదిపాక సుధాకర్ కు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దోరేపల్లి మధు, రామావత్ లాలు నాయక్, తవిటి వెంకన్న, శ్రీరాములు సంపత్, లి లింబ్యానాయక్ పంపటి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభంను కలిసిన వీరవేల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని వీరవేల్లి ముదిరాజ్ సంఘం మత్సకార సంఘం నాయకులు శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ మాత్స్యకార సంఘం నాయకులు గ్రామంలో ఉన్నటు వంటి పెద్ద సమస్య చెరువులో కలుషితం డ్రైయినేజీ వాటర్‌ని తొలగించాలని, కలుషితం అవుతున్న అండర్ గ్రౌండ్ డ్రైయినేజి 1500 మీటర్లు తొలగించాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాత్స్యశాఖ అధ్యక్షులు సోకం రాజశేఖర్, ముదిరాజ్ ఉపాధ్యక్షులు బీమరి మచ్చేందర్, కార్యదర్శి సోకం వేమన కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, సభ్యులు బీమరి మల్లేష్, తమ్మల నిలయ్యేలు పాల్గొన్నారు.

దివ్యబాల విద్యాలయంలో రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామపరిధిలోని దివ్యబాల విద్యాలయంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు సేఫ్టీ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ కాటరాజులు, కరస్పాండెంట్ చిన్నప్ప, ప్రిన్సిపాల్ హరికృష్ణ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్



నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.. రోడ్డుప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు అందరూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని, సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రతిరోజు రాష్ట్ర భద్రతా మాస ఉత్సవాల మీద ప్రోగ్రామ్స్ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులతో స్లోగన్స్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించాలన్నారు. కుటుంబంలో ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కుటుంబం మీద ఎలాంటి ప్రభావం చూపుతుందో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. హెల్మెట్ ధరించి ర్యాలీలు కూడా నిర్వహించాలన్నారు. రాష్ట్ర భద్రత మాసోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ట్రాఫిక్ డి సీపీ మల్లారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా రాణి,ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సాయి కృష్ణా, జిల్లా రోడ్లు భవనాల శాఖ అధికారి బాల ప్రసాద్,జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమంలో భాగస్వాములవ్వాలి

పరిశుభ్రత, పారిశుధ్యం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం పారిశుధ్య పనులపై కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో పారిశుధ్యం పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. రోడ్లకు ఇరువైపుల గల పిచ్చిమొక్కలు లేకుండా చూడాలన్నారు. ప్రతి ఇంటి నుండి తడిచెత్త, పొడి చెత్త సేకరించి, వచ్చిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించలన్నారు. డంపింగ్ యార్డ్‌లో చెత్త తయారిపై దృష్టి సాధించాలని తెలిపారు. డంపింగ్ యార్డ్‌ల ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై పలు సూచన చేశారు. డంపింగ్ యార్డ్‌ల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్టును తయారీకి కృషి చేయాలి అన్నారు. 100శాతం సెగ్రిగేషన్ షెడ్‌లను ఉపయోగలోకి తీసుకుని రావాలని తెలిపారు. సెగ్రిగేషన్ షెడ్‌ల ముందు కానీ, వేరే కాళీ ప్రదేశాలలో కానీ చెత్త వేసి తగలపెట్టరాదు. డంపింగ్ యార్డ్‌ల వల్ల త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా కోసం ట్యాంకులో క్లోరినేషన్ చేపట్టాలన్నారు. మురికి నీటి కాల్వలు శుభ్రం చేయుట మొదలగు కార్యక్రమములు ఖచ్చితంగా నిర్వహించవలెనని మరియు గ్రామము లో గల పల్లె ప్రకృతి వనము, బృహత్ పల్లె ప్రకృతి వనము, అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటి ప్లాంటేషన్, నర్సరీ, వైకుంఠ దామము, మొదలగు ప్రదేశములలో చేయవలసిన పనులు పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయితీ సెక్రటరీ, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల వరకు డైలీ శానిటేషన్ రిపోర్ట్ పూర్తి చేసి, పంపాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సునంద, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ అధికారి మహిళ శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంధులందరితో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేయించారు. అయిన కనిపెట్టినటువంటి లిపి ఎంతోమంది అంధుల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. అంధులు అన్ని రంగాలలో ముందడుగు వేయడానికి లిపి తోడ్పడిందని తెలియజేశారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ బ్రెయిలీ కనిపెట్టిన ఆరు చుక్కల లిపి గురించి మరియు ఆయన జీవిత విశేష గురించి తెలియజేశారు. ధరణి కోట నరసింహ గారు లూయిస్ బ్రెయిలీ గురించి మాట్లాడుతూ బ్రెయిలీ అందులకు ఆశాజ్యోతి ఆయన కనుగొన్న లిపి వలన మందుల మందరము చదువుకొని వివిధ రంగాలలో ఉద్యోగాలు పొందగలుగుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఈఓ శ్రీమతి దివ్యాంగుల శోభారాణి . జిల్లా కమిటీ, అసోసియేషన్ మెంబర్లు, సీడిపివోలు, కార్యాలయం సిబ్బంది, దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

- లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- ఎవరెవరికి ఎలా ఇస్తారనే దానిపై స్పష్టతివ్వాలి
- వృకాస రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్



నవతెలంగాణ-భువనగిరి

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు వెంటనే విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, బిఎస్పి మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏశాల అశోక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బగాని వెంకటేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారు పిలుపునిచ్చారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లబ్దిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికి రూ. 12 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రూ12 వేల రూపాయల సాధన కోసం రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీసుకోవు పోరాటాల్లో అందరం ముందు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల కార్యదర్శి బొల్లెపల్లి కిషన్, నాయకులు కళ్లెం లక్ష్మీ నరసయ్య పోశయ్య పాల్గొన్నారు.

జంగయ్యకు సన్మానం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన శాపాకా నరసింహ, అండాలుల చిన్న కుమారుడు శాపాక జంగయ్య ఉన్నతమైన విద్యను అభ్యసించి పోలీసు ఉద్యోగం సాధించడం పట్ల జలాల్పూర్ గ్రామస్తులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా గోరంటి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. యువత మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సోదరుడు శాపాక శంకర్ , , బైరు వెంకటేష్ గౌడ్, శాపాక బిక్షపతి బైరు బాలరాజ్ గౌడ్, పాలకుర్ల,నవీన్, బైరు శివాజీ, పున్న సూర్యనారాయణ, మక్బూల్, శాపకపెద్ద జంగయ్య,, శాపక లింగస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కండ్లకు గంతలు కట్టుకొని హమాలీ కార్మికుల నిరసన

నవతెలంగాణ-భువనగిరి



సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీఓను తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ అన్నారు. శనివారం సివిల్ సప్లయ్ హమాలీస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె 4వ రోజు యథావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా 4వ రోజు భువనగిరి ఎంఎల్ఎస్ గోడౌన్ వద్ద లిసివిల్ సప్లై కమిషనర్ తీరుకు నిరసనగా కండ్లకు గంతలు కట్టుకొని హమాలీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్,, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ పాల్గొన్నారు.

ప్రతిష్ట యాజమాన్యం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్



మండలపరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలోని ప్రతిష్ట పరిశ్రమ యాజమాన్యం తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా డిమాండ్‌చేశారు. శనివారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ప్రతిష్ట స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రయివేట్ లిమిటెడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేతనాలు సరిపోవడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున కార్మికులు సమ్మె చేస్తున్న తరుణంలో గత ప్రభుత్వ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి రూ.3300 పెంచే విధంగా చేసినట్టు తెలిపారు. దీంతో కార్మికులు సమ్మె విరమించారని తెలిపారు. కార్మికులు మూడు రోజులు విధులు నిర్వహించిన తర్వాత తిరిగి 43 మంది కార్మికులను విధుల నుండి తొలగించారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే తొలగించిన కార్మికులను బేషరతుగా ప్రతిష్ట యాజమాన్యం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు నాయకులు కొంతం శ్రీనివాస్‌రెడ్డి, దూసరి వెంకటేశం, యాదయ్య, గడ్డం వెంకటేశం, దూసరి వెంకటేశం, నర్సింహా, సొప్పరి శ్రీనివాస్, కంచర్ల మల్లయ్య, పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొదట ప్రతిపాదించిన స్థలంలోనే కోర్టు నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేటకు మంజూరైన సీనియర్ సివిల్ అదనపు కోర్టును మొదట ప్రతిపాదించిన కొమ్మాయిగూడం దారిలోనే నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం - రామన్నపేట ప్రాంత ప్రజలతో కలసి స్థానిక తహసీల్దార్ లాల్ బహుదూర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదట రెవెన్యూ శాఖ కొమ్మయిగూడెం రహదారిలో ఐదు ఎకరాల భూమిని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించింది అన్నారు. కోర్టుకు అనువైన స్థలం కావడంతో పరిసర భూముల్లో యజమానులు కూడా బాట ఇవ్వడానికి ముందుకు వచ్చారని, కానీ ప్రస్తుతం అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ పడుతుందనే సాకుతో శివనేనిగూడెం రోడ్డు ప్రాంతానికి మార్చడం ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పితే ప్రజలు ప్రతిఘటిస్తారని కోర్టును కూడా ఇదే ప్రాంతంలో నెలకొల్పాలని ఆయన సూచించారు. శివనేనిగూడెం ప్రాంతంలో పెడితే సుదూర మండలాలకు నుంచి వచ్చే ప్రజలకు రామన్నపేట పట్టణ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, అక్కడ క్రషర్ మిల్లులు, ఐడియాల్ కంపెనీ కాలుష్యం, శబ్దాల మూలంగా కోర్టుకు తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు. మొదట ప్రతిపాదించిన స్థలంలోనే కోర్టును కేటాయించాలని లేనిపక్షంలో రామన్నపేట మండల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఎండి రెహాన్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు ఎర్ర రవీందర్ పొట్ల చెరువు నాగయ్య,గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటేశం టిఆర్ఎస్ నాయకులు బాలగొని నరసింహ,గుండు లింగయ్య, వీరమల్ల ముత్తయ్య,ఎర్ర సత్తయ్య, గోపగోని శంకరయ్య,గోపగోని భాస్కర్, శానగొండ రాము, గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం, మచ్చ నరేష్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీ చామలకు వినతి



నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి నల్లగొండ జిల్లాలను అనుసంధానం చేస్తూ నకిరేకల్ టూ మోత్కూరు బస్సులు నడపాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌లకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించిన మానాయికుంట గురజాల మూసి నది వంతెనపై ఎలాంటి రవాణా సౌకర్యాలు లేక అడ్డగూడూరు, శాలిగౌరారం మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నకరేకల్ టు మోత్కూర్ వయా అడ్డగూడూరు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తే మహాలక్ష్మి పథకంతో ఈ ప్రాంత ప్రజలకు కొంత ఉపయోగం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ప్రాంత విద్యార్థులు పై చదువుల కొరకు నల్గొండ సూర్యాపేట తదితర పట్టణాలకు వెళ్తారని అక్కడ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రోజు కళాశాలకు వెళ్లి రావడానికి ప్రయాణ సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దీనిపై ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఆర్టీసీ ఎండి సజ్జనార్‌తో మాట్లాడి వెంటనే బస్సు ఏర్పాటుకు సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, చరణ్ మానాయికుంట గురుజాల గ్రామస్తులు చిప్పలపల్లి బన్నీ, గూని వెంకటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్టీల్లోనూ ఉపాధి హామీని అమలు చేయాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

నవతెలంగాణ-భువనగిరి



కేరళ రాష్ట్రం మాదిరిగా మున్సిపల్ పట్టణాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి వ్యవసాయ కూలీలకు, పేదలకు పనులు కల్పించాలని సీపీఐ(ఎం) భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్లో భువనగిరి పట్టణ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఆనాటి యూపీఏ ప్రభుత్వం వందరోజుల పని గ్యారంటీ పథకం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చి అందరికీ పనులు కల్పించిందానిన్నారు .అనేకమంది పేదలు 100 రోజుల పని గ్యారంటీ కల్పించడంతో పనులకు పోయి తమ కుటుంబాలను పోషించుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ కేంద్రాలలో నేటికీ వ్యవసాయం మీద ఆధారపడిన కూలీలు, ఉపాధి లేని పేదలు అనేకమంది ఉన్నారని వారందరికీ సరైన ఉపాధి పనులు లేక పెద్ద పెద్ద పట్టణాలకు వలసలు పోతున్న పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో మేనిఫెస్టోలో మున్సిపల్ పట్టణాలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేరళ రాష్ట్రం మాదిరిగా మున్సిపల్ పట్టణాలలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకము కింద పనులు కల్పించి అందరికీ ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ కమిటీ నాయకులు వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దాసరి మంజుల, శివ పాల్గొన్నారు.

5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-అడ్డగూడూర్

సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అడ్డగూడూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విజినా చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగొవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 1 చివరి గడువు అని, ఇదే నెల 23వ తేదీన పరీక్ష ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం వెబ్సైట్ tgcet.cgg.gov.inను సంప్రదించాలని కోరారు.

తీవ్ర స్థాయిలో ఉన్న కేంద్ర ప్రభుత్వ మత భావనలు

- టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్

నవతెలంగాణ-చౌటుప్పల్



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అశాస్త్రీయమైన ఎన్ఈపీ-2020 మత భావనలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్ అన్నారు. యుటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల సందర్భంగా కాకినాడకు బయలుదేరుతున్న 9వ రాష్ట్ర మహాసభ పతాక జాతకు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆ సంఘం శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కాశాయీకరణ పరిణామం భారత ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందన్నారు. దీనిలో శాస్త్రీయ ఆలోచన, ప్రశ్నించే తత్వం లేదని తెలిపారు. విద్యను వ్యాపారం, కార్పొరేటీకరణకు పెద్ద పీట వేసే విధంగా ఉందని చెప్పారు. నాణ్యమైన కూలీలను తయారుచేసే విధంగా జాతీయ విద్యా విధానం 2020 ఉన్నందున దానిని సమూలంగా రద్దుచేయాలని కోరారు. సీపీఎస్-యుపీఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మార్చిలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, కార్యదర్శులు మమత, వెంకట్‌రెడ్డి, కోశాధికారి ముత్యాలు, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు గోశిక కరుణాకర్, కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, ఎమ్‌డి.రఫీ, ఎమ్‌డి.ఖయ్యుమ్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాస్, ఎస్.పరమేశం, ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు అంజయ్య, నాగభూషణం, సత్తయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏసీపీ



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

నవతెలంగాణ క్యాలెండర్, డైరీని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నవతెలంగాణ యజమాన్యానికి పత్రిక విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పత్రికా రంగం ఎప్పటికప్పుడు ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్తలను ప్రచురించాలని తెలియజేశారు. ప్రింట్ మీడియాలో వచ్చే వార్తకథనాలు ప్రజలకు ప్రభుత్వానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి, నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్టులు సిలివేరు అంజయ్య, తొర్పునూరి మల్లేష్ గౌడ్, విలేఖరి కరంటోతు లింగనాయక్, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు విమర్శించారు. శనివారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం మండలకమిటీ సమావేశం మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న 8300 కోట్ల స్కాలర్‌షిప్పులను విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళగానే మిగిలిపోయిందన్నారు. గురుకులాల్లో, ప్రభుత్వ హాస్టళ్లలో రోజుకో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరిస్తుందన్నారు. పేరుకే కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పుకుంటున్నారు తప్ప ఆచరణలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్‌చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయకపోతే జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మధు, మనోజ్, ప్రకాశ్, శ్రావణ్, వరుణ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ కోసం 2009 నుండి 2014 వరకు ఉద్యమం చేసిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ శనివారం స్థానిక ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి ఉద్యమకారులు వినతిపత్రం అందజేశారు. ఇంటి స్థలంతోపాటు నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరుచేసేటట్టుగా జీఓ తీసుకురావాలని తెలిపారు. అర్హత ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగాల్లో ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్‌చేశారు. గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని పథకాల్లో రాయితీ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఉప్పు కృష్ణ, కట్టెల లింగస్వామి, గుంటోజు ఆంజనేయచారి, బోయ లింగస్వామి, బోరెం ప్రకాశ్‌రెడ్డి, బర్రె సుధాకర్, ఎస్‌కె.మున్న, గరిసె మహేశ్, గుండెల లింగస్వామి, ఎమ్‌డి.ఇబ్రహీమ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 05, 2025 | www.navatelangana.com

'సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం'



నవతెలంగాణ-అడ్డగూడూరు

సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు నిరుపేదలకు గొప్ప వరమని సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు అంబటి భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బూషిపాక చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓర్సు పురుషోత్తం, తునికేసి వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, మల్లయ్య, యాదయ్య, సోమయ్య, నవీన్, వెంకన్న, రవి, కృష్ణ, ప్రభు, కొండయ్య, బుచ్చయ్య, ఎల్లయ్య, సైదులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బుడగజంగాలకు ఇండ్లు కేటాయించాలి

- సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా



నవతెలంగాణ-రామన్నపేట

బుడగ జంగాల వారికి మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని నిర్నెముల రోడ్డులో ఉన్న జంగాల కాలనీలో సీపీఐ బృందం శనివారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కాలనీలో 50కుటుంబాల వరకు నివసిస్తున్నారని, కొంత మందికి సొంతం ఫ్లాట్లు ఉన్నాయని, ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడతలోనే ఇండ్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, గంగాపురం వెంకటయ్య, కళ్లెం యాదగిరి, జంగాల కాలనీ వాసులు కళ్లెం కిష్టయ్య, శిరిశాల మత్స్యగిరి, శిరిశాల యాదగిరి, శిరిశాల నర్సింహ్మా, శిరిశాల లలిత, శిరిశాల శోభ, శిరిశాల మారమ్మ, సైదమ్మ సైదులు, స్వామి పాల్గొన్నారు.

మహిళ రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

- ఐద్వా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు
- ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ- మిర్యాలగూడ

మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు ప్రభావతి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక 15 వార్డు హౌసింగ్ బోర్డు లో ఐద్వా సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. మహిళలపై నిత్యం దాడులు దోపిడీలు జరుగుతున్నాయని అనేక ప్రాంతాలలో అవమానకర సంఘటన చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పకడ్బందీ చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలకు అన్ని రంగాలలో



సమాన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

సంస్కృతీ,సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతికగా ముగ్గులు పోటీలు నిలుస్తాయని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోలబోయిన వరలక్ష్మి పాలడుగు ప్రభావతి అన్నారు శనివారం పట్టణంలోని 15 వ వార్డు హౌసింగ్ బోర్డ్ లో ఐద్వా ఒకటవ పట్టణ కార్యదర్శి మనుల అరుణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 100 మంది మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ ఉట్టి పడేలా ముగ్గులు వేశారు. మంచి ముగ్గులు వేసిన వారికి రిటైర్డ్ ఉపాధ్యాయురాలు అబ్బమండ్ల లక్ష్మీ నర్సమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త అబ్బ మండ్ల లక్ష్మి నారాయణ సహకారంతో మొదటి ద్వితీయ తృతీయ చతుర్థి బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అనంతరం మహిళలకు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా టౌన్ అధ్యక్షురాలు కౌసల్య, టూ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఊర్మిళ, గోవర్ధన, మణెమ్మ, నిర్మల, మున్నిసాబేగం, గుడి చైర్మన్ సూదిని వెంకట్ రెడ్డి,కాసుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

నవతెలంగాణ -క్లాక్‌టవర్



మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం డిమాండ్ చేశారు. శనివారం ఆ యూనియన్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నలగొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వివిధ మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా కార్మికులు అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని రెండవ పిఆర్సి లో చివరి గ్రేడ్ వేతనం 26000 ఉండే విధంగా నిర్ణయించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా 21,000 తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబల్ బెడ్రూమ్ ఇండ్లు, స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య , మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, సిఐటియు నాయకులు కోట్ల అశోక్ రెడ్డి , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నలగొండ పట్టణ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కోశాధికారి పాలడుగు వెంకటేశం, జీడిమెట్ల నరసింహ, కత్తుల కృష్ణవేణి ,దాసరి లక్ష్మమ్మ, దర్శనం ఎల్లమ్మ, ఈశ్వరమ్మ కత్తుల పద్మ, మాచర్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



నవ సమాజ నిర్మాణంలో న్యాయవాదుల పాత్ర కీలకం

- మేనేజర్ ఎం. కిషన్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రస్తుత సమాజంలో మార్పులు జరగాలన్నా, కొత్త నవ సమాజం ఏర్పాటు కావాలన్నా, సమాజం దిశ దశ మార్చుటలో న్యాయవాదుల పాత్ర కలదని పోచంపల్లి బ్యాంకు మేనేజర్ యం. కిషన్ అన్నారు. పట్టణంలోని జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాదిగా 36 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాస రావు కు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆ నాటి స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, ఈ నాటి తెలంగాణ మలి ఉద్యమ కార్యక్రమంలో న్యాయవాదుల పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. అదే విధంగా సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాస రావు పలు బ్యాంకులకు లీగల్ అడ్వైజర్ గా జీవిత భీమా సంస్థలకు అడ్వైజర్ పనిచేస్తూ సంభందిత కక్షిదారులకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమములో గుగులోతు నరేష్, శంకర్ నాయక్, వీరయ్య, వర్ధమాన గాయకుడు వీరభద్రాచారి, ప్రశాంతి పాల్గొని బొకే, శాలువాలతో న్యాయవాదిని అబినందించారు.

లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకే ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ -క్లాక్‌టవర్



పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీన పరచాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లు ,స్థలాలు ఇవ్వాలని అనేక ఆందోళన పోరాటాలు చేసిన సందర్భంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి నల్గొండ పట్టణంలో 552 ఇండ్లు నిర్మించిందని తెలిపారు. వాటిని పేదలకు పంచడం కోసం దరఖాస్తులు స్వీకరించగా సుమారు పదకొండు వేల దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఎంక్వయిరీ చేసి 3,000 మందిని అర్హులుగా అధికారులు నిర్ణయించి లాటరీ ద్వారా వీడియో కెమెరాలలో ముందు 552 మంది లబ్దిదారులను గుర్తించారని తెలిపారు. లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపికైన వారికి ప్రభుత్వం స్వాధీన పరచాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఈ నెల 6 నుండి 10 వరకు పెదగడియారం సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేస్తామని 15 నుండి 25 వరకు వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి లబ్దిదారులను ఏకం చేస్తామని తెలిపారు జనవరి 26 నాటికి ప్రభుత్వం లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు స్వాధీనం పరచకపోతే 29న విస్తృత సమావేశం నిర్వహించి ఫిబ్రవరి మొదటి వారంలో లబ్దిదారులతో ఆక్రమించడానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,గంజి నాగరాజు ,కోట్ల అశోక్ రెడ్డి ,అద్దంకి నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,సీత ,వెంకటయ్య, లబ్దిదారులు ఎస్కే లతీఫ్ ,బిక్షపతి, శ్రీనివాస్ ,సుజాత, ఎండి సుల్తాన్ పిచ్చమ్మ, రజిని, జహంగీర్ పాల్గొన్నారు.

నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలో వృధాగా ఉన్న నేతాజీ క్లబ్‌స్థలాన్ని పరిరక్షించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు తహసీల్దార్, మండల పరిషత్, కార్యాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట మెయిన్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో గతంలో నేతాజీ క్లబ్ నిర్వహించారన్నారు. ఆతర్వాత 1994లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్వహించారని, నేడు ఆ స్థలం నిరుపయోగంగా మారిందన్నారు. విలువైన ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వారు కోరారు. వెంటనే ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కంప్లెక్ నిర్మాణం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, అముద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, బోళ్ల వెంకన్న, అప్పం సంతోష్, కుందూరు వెంకటేశ్వర్లు, నకిరేకంటి సురేష్, తరిగొప్పుల వెంకటరెడ్డి, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ గుంతలు పూడ్చాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం

నవ తెలంగాణ -క్లాక్ టవర్

నల్గొండ పట్టణంలో పలు వార్డుల లో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాల్లో ఏర్పడుతున్న గుంతలు వెంటనే పూడ్చి ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడాలని సీపీఐ(ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్యశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో శివారు ప్రాంతాలైన 3,5,6,8,9,18,19, 21,25, వార్డుల లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలు జరుగుతున్నవన్నారు. పైప్ లైన్ వేసిన తరువాత పోసిన మట్టి కృంగిపోవడం గుంతలు పడుతున్నవి భూమికి ఎత్తుగా మాన్యువల్స్ కట్టడం వలన దాని చుట్టూ గుంతలు పడి ప్రమాదాలు జరుగుచున్నవి. బైకులు కింద పడడం అనేకమందికి కాళ్లు చేతులు విరగడం జరుగుతున్నది. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం కోసం పైప్ లైన్ వేసిన వెంటనే మట్టి పూడ్చడం, మాన్యువల్స్ కట్టిన దగ్గర దానికి సమానంగా మట్టి పోయడం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారులు వెంటనే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను కాంట్రాక్టర్లు పాటించే విధంగా, నిర్మాణం పూర్తి కాగానే వెంటనే గుంతలు పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ కోట్ల అశోక్ రెడ్డి ,అవుట రవీందర్, కందుల అశోక్, గాదె నర్సింహ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి,అద్దంకి నర్సింహ, గంజి నాగరాజు, కందుల ఝాన్సీ, నారగొని యాదగిరి, వేముల వెంకన్న, మందడి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'



నవతెలంగాణ-రామన్నపేట

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గీతకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండపల్లి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీరా, తాటి, ఈత, ఉత్పత్తుల శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని, 5 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా దీనికి తగిన బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం,బాలగోని నరసింహ, గోపగోని మీనయ్య, గుండు లింగయ్య, ఎర్ర సత్తయ్య, వీరమల్ల నరసింహ, గోపగోని శంకరయ్య, కల్లూరి మల్లేశం, ఆకిటి స్వామి, వీరమల్ల ముత్తయ్య, ఆకిటి గణేష్, గోపగోని భాస్కర్, వెంకటేశం పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో నవతెలంగాణ సహకారం మరువలేనిది

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ దినపత్రిక సహకారం మరువలేనిదని, ఆలేరు తహసీల్దారు కే అంజిరెడ్డి, ఎంపీడీవో సత్య అంజనేయ ప్రసాద్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం నవతెలంగాణ దినపత్రిక ఆలేర్ రిపోర్టర్ యేలుగల కుమారస్వామితో కలిసి తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయంలో వేరువేరుగా నవతెలంగాణ దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే కొత్త చట్టం ధరణిలో భూభారతి చట్టం రూపకల్పన జరుగుతుందన్నారు. చట్ట పరిధిలో ఉన్న ప్రొవిషన్ ఉపయోగించుకొని, గతంలో కంటే మరింత సమగ్రవంతంగా ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి పత్రికల సహకారం కోరుతామన్నారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలను వెలికి తీసేది పత్రికలని, అందులో నవతెలంగాణ దినపత్రిక ముందు వరసలో ఉందన్నారు.



ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, పత్రికలు, అధికారుల, అనుసంధానముతోనే, ప్రజా సమస్యలు పరిష్కరించ బడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణచంద్రావు, ఎంపీఓ అనురాధ, కిలిమంజారో శిఖరాభిరోహితుడు బిర్యాని ప్రదీప్, బిఆర్ఎస్ కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి, మంతపురి మాజీ సర్పంచ్ కర్రే ఎల్లయ్య, అడ్వకేట్ రావుల రవీందర్ రెడ్డి, కొమ్ము శ్రావణ్, మేకల నరేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -అర్వపల్లి

పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ ను జాజిరెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఉల్లెందుల సైదులు ప్రధాన కార్యదర్శి జలగం. పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాధికారి బి. బాలునాయక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ తంగెళ్ల జితేందర్ రెడ్డి , తీగల నరేష్ . అర్వపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం విజయలక్ష్మి, ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధర్మయ్య డి ఎల్లయ్య జీ. చంద్ర రెడ్డి కే .రమేష్ జీ. శంకర్ , వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పి. మల్లేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుకర్ సైదులు జిల్లా ఉపాధ్యక్షులు కాల్ రామ్ సిహెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

ఉద్యాన్ ఉత్సవ్ కార్యక్రమానికి తరలిన ఆలేరు రైతులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



హైదరాబాదు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న 'ఉద్యాన్ ఉత్సవ్' కార్యక్రమానికి శనివారం ఆలేరు మండల రైతులు తరలివెళ్లారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించే విధంగా, వివిధ పంటలకు సంబంధించిన అంశాలు, మొక్కల పెంపకంపై ఏర్పాటు చేసిన 50 స్టాళ్లను చూసి స్టాళ్లలో గల వివిధ అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన రైతులకు కల్పించారు. రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. రైతు సాధికారికత, కమ్యూనిటీ సహజ వ్యవసాయ సైంటిస్టులు, రైతులకు సహజ వ్యవసాయం, సుస్థిర హార్టికల్చర్, హైడ్రోపోనిక్స్, సేంద్రియ వ్యవసాయం విధానం, ఆయిల్ ఫామ్ సాగు,ఆఫ్ సీజన్లో కూరగాయల సాగు, డ్రై ఫ్లవర్ సాంకేతికత వంటి అంశాలను వివరించారు. ఈ పర్యటనలో రైతులు, వ్యవసాయ అధికారులు రాష్ట్రపతి నిలయం, గార్డెన్ లను పురాతన భవనాలను తిలకించారు. ఈ ఉద్యాన్ ఉత్సవ్ సందర్శన కార్యక్రమంలో ఆలేరు మండల రైతులు, ఆలేరు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఏఈవోలు నాగార్జున, శివకుమార్ పాల్గొన్నారు.

ఆరు చుక్కలతో అంధుల కోసం ప్రత్యేక లిపి

- అంధులకి బ్రెయిల్ లిపి వెలుగు రేఖ
- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



ఆరు చుక్కలతో అందుల కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి అందుల జీవితాల్లలో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిల్ అని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో లూయిస్ బ్రెయిల్ 216 వ జన్మదిన వేడుకల లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలాన చేసి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ చీకట్లో లాంతరు లేకుండా మనం నడవాలంటే భయం భయం గా ఒక్కొక్క అడుగు వేస్తూ నడుస్తాం కానీ అంధులు నిత్యం చీకటి తోనే గడుపుతారని అలాంటి వారి ఆశలను, ఆశయాలను తీర్చుటకు ప్రపంచాన్ని జయించుటకు ఒక్క లిపి ఉండాలని తపించి బ్రెయిల్ లిపిని కనిపెట్టిన మహనీయుడు లూయిస్ బ్రెయిల్ అని తెలిపారు. ఆరు చుక్కలతోనే ప్రపంచం లోని అన్ని భాషలు నేర్చుకునేవిధంగా బ్రెయిల్ లిపిని తీర్చిదిద్దటం లూయిస్ బ్రెయిల్ కి మాత్రమే సాధ్యం అయిందని అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అంధుల కోసం బ్రెయిల్ లిపి లో ఈ వి యం ద్వారా ఓటు వేసే హక్కు కల్పించి ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించటం జరిగిందని తెలిపారు. జిల్లా బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఐలాపురం ఎంపీపీ ఎస్ స్కూల్ టీచర్ సోమయ్య మాట్లాడుతూ పట్టుదల తో ఏదైన సాధించవచ్చని, పెన్ పహాడ్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య అంధుల గొప్పతనం గురించి పాట పాడి ఉత్సాహ పరిచారు.ఇమంపేట మోడల్ స్కూల్ గణితం మాస్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అంధులు అన్ని అవకాశాలు ఉపయోగించుకుంటూనారని ప్రస్తుతం సాఫ్ట్ వేర్ జాబ్ లలో కూడా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహరావు, జిల్లా ఎస్ సి సంక్షేమ అధికారి లత, మెప్మా పి డి రేణుక,జిల్లా శిశు, మహిళా,వికలాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి వాసులకు బంగారు పతకాలు



నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో శనివారం నిర్వహించిన 11వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ స్టేట్ మీట్ ఛాంపియన్షిప్ -2025 వివిధ పోటీలలో భువనగిరి పట్టణానికి చెందిన గోనూరు శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ షార్ట్ పుట్ బంగారు పతకం, అంబోజు అనిల్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ 800 మీటర్ల పరుగులో పందెంలో బంగారు పతకం సాధించారు. బంగారు పతకం సాధించడం పట్ల భువనగిరికి చెందిన పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

ఆశా వర్కర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోకేంద్రంలో శనివారం ఆశా వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని 26 మందితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని,50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, నూతన కమిటీ మండల అధ్యక్షులుగా కొండవాని, కార్యదర్శిగా సంద్రగోని సంధ్య, సహాయ కార్యదర్శిగా ధర్మ రాజేశ్వరి,ఉపాధ్యక్షురాలుగా శిగ విజయలక్ష్మి కోశాధికారిగా తుమ్మల నాగలక్ష్మి, ఆదిమల్ల పద్మ 26 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు.

ఎల్ఓసీ అందజేత

నవ తెలంగాణ -చండూరు

నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహ్మద్ యూసుఫ్‌కి రూ.2,50,00 ఎల్ఓసీని శనివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి యూసుఫ్ కుమారుడు నదీమ్ కు అందజేశారు . ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ ,ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు



నవ తెలంగాణ -నకిరేకల్

సంఘసంస్కర్తగా, రచయిత్రిగా, సామాజిక సంస్కరణలకోసం నడుం బిగించిన బహుముఖ ప్రజ్ఞాశాలి సావిత్రీబాయి పూలే 194వ జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులను నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి డివిజన్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, నకిరేకల్ మండల శాఖ అధ్యక్షులు టి.నర్సింహమూర్తి, ఎస్టీఎఫ్ మహిళా కన్వీనర్ బి. శ్రీలత, నకిరేకల్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, శాలిగౌరారం, కేతెపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవి కుమార్, పి.జయసాగర్, ప్రతినిధులు ఎ.సైదమ్మ, సుందరి, దేవయాని, యశోద, పద్మలత, సీనియర్ నాయకులు పి.తిరుమలయ్య, బి.వేణుగోపాల్, వి.శ్రీనివాస్, జి.భద్రయ్య, బి.శ్యామ్ పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి భాయ్ పూలె,షైక్ ఫాతిమా జయంతి సదర్భంగా శనివారం సీపీఐ కార్యాలయంలో వారి చిత్రపటాలకు భారత జాతీయా మహిళా సమాఖ్య తెలంగాణ అధ్యక్షురాలు ఉస్తెల సృజన పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో పుట్టముల్ల సుజాత , కౌసల్య, విజయ ,మాధవి హైమ, సునీత ,వీరజానకి పాల్గొన్నారు.

'డ్రెయినేజీ నిర్మాణంలో నాణ్యత లోపాలను సరిచేయాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీసు రోడ్డులో నిర్మిస్తున్న డ్రయినేజీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులు చేస్తున్నారని ఆరోపిస్తూ సీపీఐ(ఎం) నాయకులు శనివారం డ్రయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా మాట్లాడారు. చౌటుప్పల్ చెరువు నుండి అలుగు నీరు వెళ్లే పరిస్థితి లేకుండా ఈ డ్రయినేజీ నిర్మాణం ఉందన్నారు. వర్షాలు భారీగా వచ్చినప్పుడు ఈ డ్రయినేజీ నుండి నీరు పోయే పరిస్థితి లేదన్నారు. డ్రయినేజీ మీద వేసే స్లాబ్ చిన్న ఆటో, బైక్ వెళ్లినా కూలిపోయే పరిస్థితి ఉందన్నారు. డ్రయినేజీపై ఉన్న స్లాబ్ మూతలు పగిలిపోవడం వల్ల ప్రాణనష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కృష్ణయ్య, నాయకులు బత్తుల దాసు, లక్ష్మయ్య గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, జటంగి కృష్ణ, భావండ్లపల్లి స్వామి, బత్తుల రమేశ్, సోమరాజు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ- నకిరేకల్

మండలా న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయ సేవా కమిటీ చైర్మన్ మంజుల సూర్యావర్ మండలంలోని తాటికల్ శివారులో లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. అక్కడ పరిస్థితులను తెలుసుకొని పరిసరాలను పరిశీలించారు. ఆశ్రమంలో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. శీతాకాలంలో వృద్ధులు ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారికి పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. వారి వెంట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బచుపల్లి ప్రకాశరావు, చైర్మన్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 05, 2025 | www.navatelangana.com

బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-సూర్యాపేట

విద్యానగర్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కృపాకర్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, అభిమానులు, పలు స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, వల్దాస్ జాని, పలువురు పాల్గొన్నారు.

సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణ వివిధ జూనియర్ కళాశాలల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో జాగృతి, విద్యసంస్థల అధినేత, డిగ్రీ అండ్ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు జాగృతి డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకుంటూ వారిని ఉన్నత స్థాయిలో తీర్చి దిద్ది పెద్ద పెద్ద ఉద్యోగాలలో స్థిర పడడానికి కారకులైన సూర్యనారాయణ రెడ్డిని అభినందించారు. ఈ జన్మదిన వేడుకల్లో వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం, శీల పరశురామ్ పద్మావతి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్, చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి, సాయి కృప కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్, అధ్యాపకులు మహేందర్ పాల్గొన్నారు.

30వతేదీ వరకు రోడ్డు భద్రత మాసోత్సవం

- వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి
- 17 బ్లాక్ స్పాట్స్ తగ్గాయి
- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి





జనవరి ఒకటి నుండి నెలరోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాన్నీ విజయవంతం చేసేందుకు నల్గొండ జిల్లాలో అవసరమైన ప్రణాళికను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవ నిర్వహణపై శనివారం రాష్ట్ర బీసీ, , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవం పై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం చేపడుతున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ.రోడ్డు భద్రత మాసోత్సవానికి సంబంధించి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గోడపత్రికను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులపై 57 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందని, ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖతో కలిసి తీసుకున్న చర్యల వల్ల 17 బ్లాక్ స్పాట్స్ తగ్గాయని, జిల్లా ఎస్పీ శరతచంద్ర పవార్ పేర్కొన్నారు.ప్రస్తుతం 49 బ్లాక్ స్పాట్స్ జిల్లాలో ఉన్నాయని తెలిపారు. జాతీయ రహదారులపై డ్రైవర్లకు కంటి పరీక్షలకు ప్రణాళిక రూపొందిస్తున్నామని ,అదేవిధంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి స్పందిస్తూ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించే ఆలోచన వినూత్నంగా ఉందని జిల్లా కలెక్టర్ ను అభినందించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, ఆర్డీవో లావణ్య, పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్ : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హైదరాబాద్ నుండి రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రతా ప్రమాణాలు, మాసో త్సవాలు నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఆర్టీఓ, వైద్య, పంచాయతీ రాజ్, జాతీయ రహదారులు, ఆబ్కారీ తదితర శాఖల అధికారులతో మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. అజాగ్రత్త, అధిక స్పీడు, వేగా నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండేందుకు రంగోలి,వ్యాసరచన,డ్రామా పోటీలు నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 8న అన్ని మండలాలలోని హై స్కూల్స్ జూనియర్ కాలేజీలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని 9న హెల్మెట్ తప్పక ధరించాలి అని తెలియజేసే విధంగా మోటార్ సైకిల్ ర్యాలీ అలాగే భారీ వాహన డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో ఆర్టిఓ సురేష్ రెడ్డి, ఎంవిఐ జయప్రకాష్ రేడ్డి,ఆదిత్య, డిఐఈ ఓ బాను నాయక్, డీఈఓ అశోక్,పీఆర్, ఆర్అండ్‌బి ఈఈ సీతారామయ్య, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్‌రంగ సంక్షేమంతోనే.. అభివృద్ధి పథంలో ప్రభుత్వం

- 1104 యూనియన్ డైరీ ఆవిష్కరణలో వక్తలు

నవ తెలంగాణ-యాదగిరి గుట్ట



విద్యుత్ రంగ సంక్షేమంతోనే ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణకుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ కోదండ రామ్ అన్నారు. శనివారం 1104 విద్యుత్ సంఘం ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యుత్ రంగంలో మొదటి నుండి కార్మిక సమస్యల పరిష్కారంలో అగ్రగామి సంఘంగా ప్రధాన భూమిక పోషిస్తున్న 1104 సంఘ నాయకత్వం తమ ముందు ఉంచిన సమస్యల పరిష్కారంలో మా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి ప్రత్యక్షంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ రంగ సంక్షేమంలో 1104 పాత్ర గ్రహనీయమైందని కొనియాడుతూ.. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న విద్యుత్ అమెండ్మెంట్ బిల్లు విషయంలో సంస్థ సంరక్షణకై 1104 నాయకత్వంలో విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు 1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయి బాబా మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు ఆర్టిజన్ లు ఎదుర్కొంటున్న 16 సమస్యలను నాయకులకు తెలిపారు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట నలు మూలాల నుండి 4000 మంది ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో అడిషనల్ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎస్ సుధీర్ అడిషనల్ సెక్రటరీ జి వరప్రసాద్ 1104 యాదాద్రి రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు పి.యాదగిరి ఎస్. అమర్నాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జే. వెంకటేష్, అడిషనల్ సెక్రటరీ పి.తిరుమల్, ట్రెజరర్ ఏ. శ్రీనివాసరెడ్డి మరియు భువనగిరి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మిరాజ్ షకీల్ బేగ్ - టి.రమేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, అడిషనల్ సెక్రటరీ జి.బాబు, ట్రెజరర్ బి.శ్రీను, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ.రమేష్ - జి.సోమేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. సురేందర్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీలు పి.అశోక్, యాదయ్య, కోశాధికారి ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

నవ తెలంగాణ- ఆత్మకూర్ ఎస్

ప్రభుత్వ విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వానికి స్వచ్ఛంద సంస్థలు సేవా సంస్థలు సహకారం అందించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకి కృపాకర్ రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్ స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏకమల్లు ఆధ్వర్యంలో కొంతమంది హాస్టల్ విద్యార్థినులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రభుత్వం రాష్ట్ర విద్యార్థినులకు తగిన సౌకర్యాలు కల్పిస్తుందని మంచి ఫలితాలను సాధించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు. దుప్పట్లు పంపిణీ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హాస్టల్లో విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దారాసింగ్, జిసిడిఓ పూలన్, జేఏసీ చైర్మన్ భూపతి రాములు,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏకమల్లు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవ తెలంగాణ -నకిరేకల్



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ -క్లాక్‌టవర్

సమగ్ర శిక్ష ఉద్యగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, వివిధ మంత్రులకు ట్విట్టర్ వేదికగా సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు మాట్లాడారు. .దీక్షకు మద్దతుగా హై కోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ , ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శోభన్ బాబు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పితామహుడు సర్ ఐజెక్ న్యూటన్

నవతెలంగాణ -పెద్దవూర

సర్ ఐజాక్ న్యూటన్ ఒక ఆంగ్లేయ భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్తగా,సిద్ధాంత కర్త, తత్వవేత్తగా ఈ ప్రపంచంలో అందరి కంటే గొప్ప శాస్త్రజ్ఞుడని, సైన్స్ పితామహుడని బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ పాండు రంగారెడ్డి అన్నారు. శనివారం సర్ ఐ జెక్ న్యూటన్ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలనుకొనియాడారు ప్రకృతిసిద్ధమైన తత్వశాస్త్రం, అది సైన్సుగా ఎలా పరిణామం చెందినది అన్న అంశంపై ఆయన ఎనలేని కృషి చేశారని,అందువలననే ఆధునిక ప్రపంచం న్యూటన్ సైన్సు పితామహుడిగా గౌరవస్తుందని అన్నారు.అలాంటి గొప్ప మహనీయున్ని మన అందరం ఎల్లప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలని తెలిపారు.

మానవ వ్యాధుల నివారణలో ఔషధ మొక్కల పాత్ర కీలకం

ఆచార్య ముస్తఫా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మానవ వ్యాధుల నివారణలో ఔషద మొక్కల పాత్ర కీలకమని‌ాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య ముస్తఫా అన్నారు. శనివారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం ఔషధ మొక్కలపై నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వృక్షాల వర్గీకరణ, ఔషధ మొక్కలు, వృక్షజాతుల గుర్తింపు , ముఖ్యంగా వ్యాధుల నివారణలో మొక్కల పాత్రను విద్యార్థులకు వివరించారు. మానవ మనుగడకు మొక్కల ఆవశ్యకతను ,సంరక్షణ బాధ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ అధిపతి, మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్, అధ్యాపకులు డా శ్రీను , డా వై వెంకటేశ్వర్లు, డా టి నరసింహస్వామి, డా శ్రావ్యపురి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- చండూరు

సమయ పాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై అనార్హత వేటు వేయాలని కోరుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ మండలంలోని కొండాపురం గ్రామంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు తగిన సమయానికి రాక పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు, బడి పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు రావడానికి ఇష్టపడటం లేదని, ఉన్న ఉపాధ్యాయులు సరైన రీతిలో బోధించడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమయానికి రాని వారిపై అనార్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని నామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగూరు సంజీవయ్యతో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడారు..ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల ప్రధానకార్యదర్శి బూరుగు వెంకటేశ్వర్లు,మండల కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ బి.పురుషోత్తం రాజు,నామాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, ఎన్.మాధవి, జి.విజయలక్ష్మి, ఎన్.సునీత, రమాదేవి, వై.ప్రదీప్ కుమార్, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు డిక్లరేషన్ ఇవ్వాలనడం దారుణం

- రైతు భరోసాకు ఎగనామం పెట్టేందుకే కుట్రలు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, జెడ్పీమాజీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రైతుభరోసాకు అనేక నిబంధనలు పెట్టి, రైతు డిక్లరేషన్ ఇవ్వాలనడం దారుణమని, రైతుంబంధుకు ఎగనామం పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ , జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రైతు బంధులో 22 వేల కోట్లు దుర్వినియోగం అంటున్నారు కదా... ఆ రైతులు ఎవరో వారి జాబితాతో గ్రామ పంచాయతీల్లో పెట్టాలన్నారు. రైతుల అండగా ఉండేందుకు వ్యవసాయాన్ని ఇష్టంగా మార్చే అందుకు కేసీఆర్ రైతుబంధు ను పెట్టారన్నారు. పత్తి, మిర్చి, కంది లాంటి మెట్ట పంటలు వేసే ప్రాంతాల్లో రెండో పంట వేయడానికి ఆస్కారం ఉండదన్నారు. ఇపుడు వీళ్లకు కట్ చేయడానికి కుట్రలు చేస్తున్నాన్నారు. రైతుల సమాచారం అంతా ప్రభుత్వం వద్ద ఉన్నదని, ప్రజా పాలన దరఖాస్తుల్లో సైతం రైతు బంధు సమాచారం ఇచ్చారని, ఇవన్నీ ఉన్నాక మళ్ళీ ఎందుకు ప్రమాణ పత్రాలు అని ప్రశ్నించారు. వ్యవసాయం చేసుకునే రైతులతో పాటు 22 లక్షల మంది కౌలు రైతులకు భరోసా ఇస్తామన్నారు. వాళ్ళ పరిస్థితి ఏంటో స్పష్టం చేయాలన్నారు. వ్యవసాయ కూలీలకూ ఇస్తామన్న డబ్బులు ఎపుడు ఇస్తారని, రుణ మాఫీ ఎంత మందికి ఇచ్చారో? బోనస్ ఎంత మందికి ఇచ్చారో... గ్రామాల్లో జాబితాలు పెట్టాలని డిమాండ్ చేశారు.

ఒక్కో రైతుకు ప్రభుత్వం 17,500 బాకీ ఉన్నది.
మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో రైతుకు 17,500 బాకీ ఉందని, రైతులకు మోసపూరిత హామీలిచ్చి మోసం చేసిన ప్రభుత్వంపై పోరాటాలు చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. రైతు భరోసాకు ఎగనామం పెట్టాడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. మూడు పంటలకు ఏమో కానీ కాంగ్రెస్ హయాంలో ఒక్క పంటకు దిక్కు లేదన్నారు. కేసీఆర్ హయాంలో కరోనా కష్టకాలంలో కూడా రైతు బంధు ఆపకుండా రైతులకు ఇచ్చారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల్లో వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కేసులు, తిట్ల దండకం చేస్తున్నారన్నారు.ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని గ్రహించే స్థానిక సంస్థల ఎన్నికలకు భయ పడుతున్నారన్నారు. రాష్టంలో ఆంధ్ర పెత్తనంలోని కాంగ్రెస్ నేతలు పాలిస్తునారన్నారు. 13 మంది సలహాదారుల్లో 8 మంది ఆంధ్ర ప్రాంత వాళ్ళు ఉన్నారు. నిమ్మగడ్డ రమేష్, అనిలా రఘునాథరెడ్డి, శ్రీరామ సూర్య దేవర ప్రసన్న కుమార్, ఆదిత్య దాస్ శ్రీఆంజనేయ రెడ్డి, శ్రీనివాసరావు లాంటి ఆంధ్ర వారి సలహాలతో ప్రభుత్వం నడుస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల బోతు భాస్కర్ రావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య మున్సిపల్ మాజీ చైర్మెన్ సైదిరెడ్డి , రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు చీరా పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్, రామారావు,మాజీ ఆర్.ఓ మాలేశరణ్య రెడ్డి, నల్గొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగోని గణేష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ చర్చలు జరపాలి:ఎస్ఎఫ్ఐ

- 6న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యా యాల ముందు ధర్నా
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

నవతెలంగాణ-పెద్దవూర

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కరం కొరకు ప్రభుత్వం



వారితో వెంటనే చర్చలు జరపాలని ఎస్ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం జిల్లా ఆఫీస్ భేరర్స్ సమావేశం పెద్దవూర లో జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో కేజీబీవి పాఠశాలలో సిబ్బంది లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు నష్టపోయే ప్రమాదముందన్నారు. విద్యారంగంలో ఎంతో గొప్ప సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకపోతే అధికారుల పని ప్రభుత్వ పని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టడంతో విద్యావ్యవస్థ కుంటుపడుతుందన్నారు. గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ రేషన్ చేస్తామని చెప్పిన మాటలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుర్తుకు లేవా అని ప్రశ్నించారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో కలిసి ప్రభుత్వం చర్యలు సఫలంగా జరిపి వారిని విధుల్లోకి చేరే విధంగా ప్రభుత్వ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్, రమావత్ లక్ష్మణ్ నాయక్ కోరె రమేష్, బుడిగ వేంకటేష్ ,ముస్కు రవీందర్, నల్లబెల్లి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను శనివారం స్థానిక కలెక్టర్ మీటింగ్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో అంధుల కోసం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి బ్రెయిలీ బుక్ లిస్టుని తయారు చేయాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కేవీ కృష్ణవేణి మాట్లాడుతూ అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ చరిత్రను . వివరించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ రాజకుమార్ గారు ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పద్మ గారు డిఆర్డిఏ మోహన్ రెడ్డి, సిడిపిఓ హరిత , మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ సిబ్బంది సునీత, నాగిరెడ్డి ,వెంకటరెడ్డి , అంధసంఘాల నాయకులు సైదులు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన, ఆదివాసీ కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

నవ తెలంగాణ -నాగార్జునసాగర్

గిరిజన సహకార అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్ టి సెల్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన నాగార్జున సాగర్ లో ఈ నెల 5నుంచి 11వరకు జరిగే అఖిల భారత గిరిజన ఆదివాసీ కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కాంగ్రెస్ ఎస్ టి సెల్ నియోజక వర్గ అధ్యక్షులు సపావత్ పాండు నాయక్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు సభ స్థలి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు కేతావత్ నాగేశ్వర్ నాయక్, కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు సపావత్ పాండు నాయక్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు అనుముల నాగేందర్ నాయక్, తిరుమలగిరి (సాగర్)బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్,మునినాయక్, శౌరి నాయక్, హరి నాయక్, శంకర్ నాయక్, తారాసింగ్, భాస్కర్ నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై విచారణ

- 94 శాతం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై జిల్లా హౌసింగ్ బోర్డ్ పిడి విజయ్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం విచారణ నిర్వహించారు. పట్టణంలో 94శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తికాగా ఈ సర్వేలోని ఇండ్లలో మట్టి గోడలు, సిమెంట్ కూడలెన్ని, స్లాబ్ ఇండ్లు, పెంకుటిన్లు ఎన్ని ఉన్నాయనిపై విచారణ నిర్వహించారు. సుమారు 102 ఇండ్లపై విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఖదీర్, బిల్ కలెక్టర్ అనురాధ, సిబ్బంది రామస్వామి, నకిరేకంటి రాము, ప్రవీణ్, రమేష్ తదితరులున్నారు.

ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం

నవతెలంగాణ-అడ్డగూడూరు

ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాదిగ కళామండలి మండల కమిటీ ఏర్పాటు కోసం సూర్యాపేట మాదిగ కళామండలి జిల్లా అధ్యక్షులు ఎర్ర అందీప్ మాదిగ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ చిప్పలపల్లి మల్లేష్ మాదిగ వంగూరి నరేష్ మాదిగ ఇంచార్జ్‌లుగా హాజరై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి పనుమటి సతీష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్మాదిగ, ఉపాధ్యక్షులు మందుల జానీ మాదిగ, జిల్లా రాకేష్,సీనియర్ నాయకులు దర్శనలా సతీష్ మాదిగ , ఎడ్ల వెంకటయ్య మాదిగ, బోనాల నరేందర్,గజ్జెల్లి కృష్ణ, చిప్పలపల్లి సుధాకర్ మాదిగ, బుర్ర ప్రభాకర్ మాదిగ, తీగల సైదులు ఊడుగు మారయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలైందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లింగగిరి స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘ సంస్కర్త ఉపాధ్యాయులు జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే మహిళల కోసం పోరాటం చేసిందన్నారు. దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేశారని తెలిపారు. మహిళల విద్య, అభివృద్ధి కోసం కృషిచేసిన ఉద్యమకారిగా ఆమె పని అభివర్ణించారు. ఆమె ఆశయాను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి, ఐద్వా నాయకురాలు, బండి లక్ష్మీ, వెల్లం శెట్టి రేణుక, ప్రిన్సిపాల్ ఇంజమూరి, రేవతి టీచర్స్, షేక్ రబీనా, చరణ్య నవ్య షేక్ జరీనా, పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవ తెలంగాణ-చింతలపాలెం

సిమెంట్ పరిశ్రమ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ వట్టేపు సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లని వివిధ సిమెంట్ పరిశ్రమల్లో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంజని సిమెంట్, మహా సిమెంట్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై సర్వే చేశారని, సిమెంట్ పరిశ్రమల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు, వలస కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాష్, శీను, లక్ష్మయ్య, ఉపేందర్, రాజా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

దామోదర్ రెడ్డిని కలిసిన చెవిటి వెంకన్న

నవ తెలంగాణ - మద్దిరాల

మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రాం రెడ్డి దామోదర్ రెడ్డిని రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర , సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాల గురించి ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఏవీ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే

నవతెలంగాణ -నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ఫైనల్ కాలనీలోని జెన్కో డీఏవీ పాఠశాలలో యాన్యువల్ ఇంటర్ హౌస్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సి ఈ వి .మంగేష్ కుమార్ , యస్.ఈ బి.రఘురాం లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు, శరీర దృఢత్వా నికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు పి వాసుదేవ్ విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆటల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సివిల్ యస్ఈ రామకృష్ణ రెడ్డి , పి ఈ టి సాయికృష్ణ పాల్గొన్నారు.